అంశం: 17

# ప్రకృతి, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలు

**లక్ష్యం:**

విభిన్న సంప్రదాయాలు మరియు సంస్కృతులపై గౌరవాన్ని కలిగిఉందాం.



**నేపథ్యం:**

విభిన్న సంస్కృతీ సాంప్రదాయాలను, వారి ఆచార వ్యవహారాలను అర్థంచేసుకుని ఉమ్మడిగా జీవించేలా చేయడం విద్యాలక్ష్యాలలో ఒకటి. ప్రజలు ప్రకృతిని పవిత్రంగా భావిస్తూ, సత్సంబంధాలు కలిగిఉంటారు. ఈ సంప్రదాయం ఒక తరం నుండి మరొక తరానికి వారసత్వంగా అందజేయబడుతూ వస్తుంది. దేశ నైసర్గిక స్వరూపంలో వైవిధ్యం వల్ల భిన్న ప్రాంతాల్లోని ప్రజల ప్రతిచర్యలు ప్రకృతి, పరిసరాలతో కూడా భిన్న విధాలుగా ఉంటాయి. తిరిగి వాటి ప్రభావం సంస్కృతి మరియు సంప్రదాయాలమీద వుంటుంది.



**పద్ధతి:**

1. మనిషి, ప్రకృతి మధ్య సంబంధాలు, స్థానిక నమ్మకాలు / పద్ధతులను గురించి ముందుగా రూపొందించుకున్న ప్రశ్నావళిని ఉపయోగించి ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించండి.
2. వార్తాపత్రికలు, మాస పత్రికలు, టెలివిజన్, అంతర్జాలం మొదలైన వాటి నుండి వివిధ ప్రదేశాలలోని సంస్కృతి, జీవనశైలులకు సంబంధించిన సమాచారం సేకరించండి.

**ముగింపు:**

మన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అన్నీ ప్రకృతిలో ముడిపడి ఉంటాయి. పండుగల పేరిట మనం చెట్లను, జంతువులను, నదులను పూజిస్తాం. అంటే అవి ఎంతో విలువైనవని

వాటివల్లనే మన జీవనం సుఖవంతంగా సాగుతోందని నమ్ముతాం. పేదసాదలకు సాయంచేస్తాం. జాతరలు, ఉత్సవాలు, తిరునాళ్ళు వంటి సంబరాలు అందరం కలిసిమెలిసి జీవించడానికి ఎంతగానో తోడ్పడతాయి. గ్రామంలోని అన్ని రకాల వృత్తి నిపుణులకు వీటివల్ల ఉపాధి దొరుకుతుంది. మన ఇంటిలో జరిగే శుభకార్యం ఎందరికో ఉపాధి కలిపిస్తుంది. దాని నిర్వహణలో అందరి ఉమ్మడి భాగస్వామ్యం ఉంటుందని తెలియజేస్తుంది. అయితే ఆయా సందర్భాలలో మనం చేసే పనులు నదీ జలాలను కలుషితం చేస్తాయి. చెత్తా చెదారంతో నింపివేస్తాయి. భక్తిభావం స్థానంలో విసుగు పుట్టించేలా వాతావరణం మారిపోతుంది. దీనిని అరికట్టవలసిన బాధ్యత మనదేనని గుర్తిద్దాం. అందరం కలిసి ఆనందంగా గడుపుదాం.

ఏ నిర్దిష్టమైన చర్యలు, ప్రకృతిని ఏవిధంగా కాపాడగలవో తెలియజేస్తూ ఒక నివేదిక రూపొందించండి.

### తదుపరి చర్యలు:

1. దేశంలోని విభిన్న ప్రాంతాల్లో గల సాంస్కృతిక వైవిధ్యం, పండుగలు మొదలైన వాటిని గురించి మీ తరగతులలో చర్చించండి.
2. దేశంలోని భిన్న ప్రజలు ఆచరించే పండుగలు, పద్ధతులు, నమ్మకాలు మొదలగు వాటి గురించి సమాచారాన్ని సేకరించండి.
3. మీ ఊరిలో కూడా రకరకాల సంస్కృతి సాంప్రదాయాలను పాటించే కుటుంబాలు ఉంటాయి. వారి ఇళ్ళకు వెళ్ళి వారు పాటిస్తున్న సాంప్రదాయ పద్ధతులు, పండుగల వివరాలను తెలుసుకోండి. ఒక నివేదికను తయారుచేసి పాఠశాల పత్రికలో ముద్రించండి.
4. చెట్లు, జంతువులపట్ల మన ప్రేమ, దయ ప్రదర్శించడానికి ఏమేమి పనులు చేయవచ్చో జాబితా రాయండి.
5. కొన్ని జాతరలు పండుగలు ఉత్సవాలలో కులమత విభేదాలు లేకుండా ప్రజలందరు పాల్గొంటుంటారు కదా ఇవి ప్రజలమధ్య స్నేహ భావాన్ని పెంపొందించడానికి పనికి వస్తాయని మీరు అనుకుంటున్నారా ? అలాంటి సంధర్భాల వివరాలు రాయండి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ